01 page 23_01 page 23.qxd 22-04-2026 PM 11:01 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
23 ఏప్రిల్ 2026 గురువారం పేజీలు 4

పరిశ్రమల స్థాపన వేగవంతం చేయాలి

: ఎంఓయూలు కుదిరిన పరిశ్రమలను తక్షణమే ప్రారంభించాలి
: అమలులో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలి

కర్నూలు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : జిల్లాలో పరిశ్రమల స్థాపనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంఓయూలు కుదిరిన మరియు అనుమతులు పొందిన ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలులో ఉన్న వివిధ పరిశ్రమల ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్టుల వేగవంతమైన అమలు, భూసేకరణ, అవసరమైన అనుమతులు, అలాగే ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో మొత్తం 38 పరిశ్రమల ఏర్పాటుకు ఎంఓయూలు కుదిరాయని తెలిపారు. ఇంకా ప్రారంభం కాని పరిశ్రమలను తక్షణమే ప్రారంభించాల్సిందిగా, ఇప్పటికే ప్రారంభమైన పరిశ్రమలను వేగంగా పూర్తి చేయాలని, పూర్తయిన పరిశ్రమలను త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, ఎపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

134 మంది పోలీసుల బదిలీలు

: ఒకే చోట 5 సంవత్సరాలు పూర్తి చేసిన సిబ్బందికి బదిలీలు

కర్నూలు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త : జిల్లాలో సాధారణ బదిలీలలో భాగంగా పోలీసు సిబ్బందికి పారదర్శకంగా కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఒకే పోలీసు స్టేషన్‌లో ఐదేళ్లు సేవ పూర్తి చేసిన సిబ్బందికి బదిలీలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జరిగిన ఈ కౌన్సిలింగ్‌కు మొత్తం 134 మంది హాజరయ్యారు. ఇందులో 15 మంది ఎఎస్పైలు, 25 మంది హెడ్ కానిస్టేబుల్స్, 94 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, గతంలో పనిచేసిన స్టేషన్లు కాకుండా, స్వంత మండలం మరియు నియోజకవర్గం మినహాయించి ఇతర పోలీసు స్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఖాళీల ఆధారంగా స్టేషన్లను ఎంచుకోవాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా మరింత బాధ్యతతో పని చేయాలని తెలిపారు. కౌన్సిలింగ్ ద్వారా కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు కల్పించడంతో పోలీసు సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిపిఓ ఏఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న..ఎండలు..!

- బెంబేలెత్తుతున్న జనం
- మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు
- వడదెబ్బకు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు
- విద్యార్థులకు తప్పని ఇక్కట్లు

• వివరాలు 2లో

భానుడు భగభగలాడుతున్నాడు. పగటిపూట ఎండ వేడిమి.. రాత్రి పూట ఒక్క పూతతో సాధారణ జనం అల్లాడిపోతున్నారు. ఎండ దెబ్బకు మధ్యాహ్నం పూట బయటకు రావటానికి భయపడుతున్నారు. రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బయటి ప్రాంతాల్లో పనులు చేసుకునేవారు పనులకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్త పడాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎండలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఏప్రిల్ నెల మూడో వారంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే.. మే నెలాఖరుకు పరిస్థితి ఎలా ఉంటుందనే విషయంపై తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుతం జిల్లాలో 40 డిగ్రీల నుంచి 44 డిగ్రీల వరకు ఎండ వేడిమి నమోదు అవుతుంది. ఈ ఎండలకు బయటకు వెళ్లి పనులు చేసుకోవాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పాఠశాలలు కోచింగ్ లకు వెళ్లే విద్యార్థులు మరింత బాధపడుతున్నారు. ప్రస్తుతం వైశాఖమాసం ప్రారంభంలో ఉండడంతో ఎండ తీవ్రత ఇలా ఉంటే ఇక రానున్న రోహిణి కార్తీ ఎలా ఉంటుంది అనే విషయంలో భయాందోళనలు నెలకొన్నాయి.

కర్నూలు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : బాణుడు రోజురోజుకు ప్రచండంగా మారుతూ తీవ్ర ప్రతాపం చూపుతున్నాడు. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రోడ్డు సైడ్ వ్యాపారులు పగలంతా ఎండకు ఉండాల్సి వస్తోంది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక నానా పాటలు పడుతున్నారు. ఇక విద్యార్థుల పరిస్థితి మరో విధంగా ఉంది. వేసవికాలం వచ్చింది సెలవులు ఇవ్వడం అనేది పాతకాలం పరిస్థితి. ప్రస్తుతం వేసవి సెలవుల్లో సైతం చాలా పాఠశాలలు, కళాశాలలు వేరువేరు కారణాలతో తరగతులు నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా నీట్ కోచింగ్.. ఎంసెట్ కోచింగ్ లకు వేల సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నారు. వారందరూ మధ్యాహ్నం ఎండకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు నగరంలో...

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్‌ను సందర్శించిన..
కృష్ణాబోర్డు బృందం

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులను కృష్ణాబోర్డు పరిధిలోకి తీసుకునేందుకు బోర్డు ప్రతినిదుల బృందం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్‌ను సందర్శించింది. జల వివాదాల నేపద్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కృష్ణా నది నీటి ఆధారంగా నిర్మించిన ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించాలని సూచించినా రెండు రాష్ట్రాలు ముందుకు రావడం లేదు. ఈ నేపదజ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకునేందుకు కృష్ణాబోర్డు చైర్మెన్ సుబ్రాంగ్‌సో బిస్వాస్ నేత ృత్వంలో బృందం బుదవారం పర్యటించింది. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన హెడ్ రెగ్యూలేటర్ నుండి నీటి విడుదల సామర్థ్యం, గేట్ల పటిష్టత ఎలా వున్నాయని ,టెలిమీటర్ ఎక్కడ ఏర్పాటు చేసారనే వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నాలుగు గేట్లతో నిర్మించిన పాత హెడ్‌రెగూ లేటర్ గేట్ల పటిష్టత, నీటి లెవెల్ కొలతలు తెలిపే స్కేల్ ఎక్కడ ఏర్పాటు చేశారనే అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కృష్ణా బోర్డు బృందం సభ్యులు జాన్‌గిడ్, కాంబోజి, ఈఈ రవిచంద్ర, ఎస్ఈ శివశంకరెడ్డి, డిఈలు సుబ్రమణ్యం రెడ్డి, నగేష్, సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ మణికంఠ, ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

– పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

గడివేముల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిరుపాడు గ్రామానికి చెందిన పగిడిపాల శ్రీనివాసులుకు రూ.26,218 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉంటుందని, కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బీసీ సెల్ గడివేముల మండల అధ్యక్షులు సి.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



పెట్టుబడుల కోసం.. జర్మనీలో మంత్రి టీజీ భరత్ గుప్తా పర్యటన

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా జర్మనీలో పర్యటిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే దిశగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఇండియా పెవిలియన్‌ను ప్రారంభించి, భారతదేశపు పారిశ్రామిక సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సౌరర్, కార్ల్ మేయర్, ఆండ్రిట్జ్, మాన్‌ఫోర్ట్స్, ట్రూట్జ్‌స్లర్ వంటి కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యి

టెక్స్‌టైల్స్ మరియు అధునాతన తయారీ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. ఏపీని టెక్స్‌టైల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు ముందుకు వెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భారత్‌జర్మనీ మధ్య పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడమే తన పర్యటన లక్ష్యమని చెప్పారు.

వైభవంగా.. స్వర్ణరథోత్సవం..!

శ్రీశైలం ప్రాజెక్టు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త : ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణ రథోత్సవం జరిపించబడింది. ఈస్వర్ణ రథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో

ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం, ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి కె. వెంకటేశ్వరరావు, అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లకు, గ్లాసులకు పరిమితమైన..
పుట్టపాశం చెత్త సంపద కేంద్రం

గోనెగండ్ల,,ఏప్రిల్, 22,ప్రభాతవార్త : మద్యం బాటిళ్లకు ప్లాస్టిక్ గ్లాసులకు నిలువ ఉంచుకునే కేంద్రాలుగా చెత్త సంపద కేంద్రాలు గ్రామీణా,ప్రాంతాలలో మిగిలిపోతున్నాయి. గ్రామంలోని తడి చెత్త పొడి చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరించి గ్రామ శివార్లలో ఉన్న చెత్త సంపద కేంద్రంలో ఉంచి దానికి ద్వార వర్మికంపోస్టును తయారు చేసి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలని ప్రభుత్వం గ్రామానికి కోక చెత్త సంపద కేంద్రంను ఏర్పాటు చేసింది.ఆది కాస్తా పక్కదారి పడుతుంది.మద్యం బాటిళ్లకు,ప్లాస్టిక్ గ్లాసులు నిలువ ఉంచుకునే కేంద్రంగా తయారయ్యాయి.గోనెగండ్ల మండల పరిధిలోని పుట్టపాశం గ్రామంలో గత పదేళ్ల క్రితం చెత్త సంపద కేంద్రంను హంద్రీకి వెళ్లే దారిలో నిర్మించారు. అయితే అది కాస్తా నిరుపయోగంగానే మారింది.చెత్త సంపద కేంద్రంలో తడిచెత్త కాని పొడి చెత్తకాని కనిపించడం లేదు.వర్మికంపోస్టు తయారు చేసేందుకు నిర్మించిన సిమెంట్ తోట్లలో కేవలం మద్యం బాటిళ్లు,ప్లాస్టిక్ గ్లాసులు మాత్రమే కనిపిస్తాయి.వాటిని నిలువ చేసుకునే కేంద్రంగా చెత్తసంపద కేంద్రంగా మిగిలిపోయిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికై సంబంధించిన అధికారులు స్పందించి చెత్త సంపద కేంద్రంలో మద్యం బాటిళ్లను ప్లాస్టిక్ గ్లాసులను తొలగించి తడిచెత్త,పొడి చెత్తతో వర్మికంపోస్టును తయారు చేసి గ్రామపంచాయతీ ఆదాయం తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రదాన లక్ష్యం

నంద్యాల ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి : అంధ్రప్రదేశ్ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానాకి ప్రతి ఒక్కరరు బాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు రాజకుమారి పిలుపు నిచ్చారు. బుదవారము కలెక్టరేట్ లోని పిజిఆర్‌యస్‌హాలులో మారక ద్రవ్యాల నియంత్రణపై నిర్వహించిన సమావేషములోజిల్లా యస్‌పి సునీల్ షేరాన్ తో కలిసి అమె పాల్గొన్నారు.ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రదాన లక్ష్యమని పేర్కొంటు డ్రగ్స్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరుయ బాగస్వాములుకావాలని సూచించారు యువత మారకద్రవ్యాలకు బానిసలుగా మారకుంఁ కాపాడటము అత్యంత అవసరమన్నారు. పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్‌స వల్ల కలిగే అరోగ్య సమస్యలు మరియు సామాజిక దుష్పభావాఇలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.డ్రగ్స్ సరపఱా విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పిల్లల ప్రవర్తనాలో మార్పులను గమనిస్తూ వారు చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగ ఖఉండాలని సూచించారు. సమాజం మొత్తం కలిసి పని చేసినప్పుడు డ్రగ్స్ సమస్యను నిర్మూలించగలమని అమె స్పష్టం చేశారు. డ్రగ్స్ అలవాటు వ్యక్తిని క్రమంగా పతన దిశగా నడిపిస్తుందని కలెక్టరు పేర్కొన్నారు. తాలత్కిలిక అనందము కోసం ప్రారంభమయ్యే ఈ అలవాటు అర్థిక మరియు నైతిక విలువలను

దెబ్బతీస్తుందన్నారు. స్నేహితుల ప్రభావముతో మరింత మందిని ఈ దుష్పవర్తనలోకి లాగడము జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కు బానిసైన వారి వల్ల కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని కలెక్టరు తెలిపారు. తల్లిదండ్రులు మానసికంగా కుంగిపోతూ చివరకు పిల్లలలను పునరావాస కేంద్రాకలు తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడతున్నాయని పేర్కొన్నారు.విద్యార్తులకు కష్టపడి చదివి తల్లిదండ్రులు మరియు గురువులకు గర్వకారణంగా నిలవాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే విదముగా జీవిస్తూ దేశ అబివృద్దిలో తమ వంతెఉ పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు.డ్రగ్స్ వినియోగము లేదా విక్రయాలపై సమాచారము ఉన్న వారు వెంటనే సంబందిత అదికారులకు తెలియచేయాలని కోరారు.ఇందు కోసం1902 మరియు టోల్‌ఫ్రీ నంబరు 1972ఈఅందుబాటులో ఉన్నాయని తెలిపారు. పిర్యాలు చేసిన వారికి ప్రభుత్వం పూర్తి సహకారము అందిస్తుందని భరోసా ఇచ్చారు. యస్‌పి మాట్లాడుతూ డ్రగ్స్ సమస్యల సమాజం మొత్తం బాద్యతగా తీసుకోవాలని అన్నారు,. ఎక్కడైనా అనుమాస్పద కార్యాకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారము ఇవ్వాలని సూచించారు. మద్యం ధూమపానము అదిక మోబైల్ వినయోగము వంటి వ్యసనాలును నివారించాల్సిన అవసరము ఉందన్నారు.

అత్యంత వైభవంగా.. బసవేశ్వర స్వామి రథోత్సవం..!

: రథోత్సవంలో పాల్గొన్న గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,సోదరులు

చిప్పగిరి,ఏప్రిల్ 22,ప్రభాతవార్త : చిప్పగిరి మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామంలో శ్రీ బనవేశ్వర స్వామి మహా రథోత్సవము కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేదమంత్రాలు చరణాల మధ్య రతమును గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,మరియు సోదరులు గుంతకల్ టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,దేవరగట్టు ఆలయ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ,ఎమ్మెల్యే తనయుడు,యువ నేత

గుమ్మనూరు ఈశ్వర్ తదితరులు స్వామి రథోత్సవ కార్యక్రమంలో అందరితో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక బనవేశ్వర స్వామి ఆలయం నుండి మారెమ్మ దేవాలయం వరకు రతాన్ని లాగారు.ఈరతోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి ఆలూరు గుంతకల్ బళ్లారి నియోజకవర్గాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు.భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.గుంతకల్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తలారి మస్తానప్ప,జిల్లా టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు సరోజమ్మ పాల్గొన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చిప్పగిరి.హోలగొంద ఎస్సైలు సీవీ నరసింహులు,దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః నగరపాలక సంస్థ నూతన కమిషనర్ చల్లా ఓబులేసు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం రాత్రి వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు. అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజరు చిన్నరాముడు, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్షోత్సవాలను విజయవంతమగూ నిర్వహించాలి

నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్తప్రతినిధి : పోషణ పక్షోత్సవాలను విజయవంతమగూ నిర్వమిస్తు ప్రజల్లో అరోగ్య మరియు పోషకాహారంపై విస్రృత మైన అవగాహణ కల్పించాల్సి న అవసరము ఉందని కలెక్టరు రాజకుమరి తెలిపారు. బుతదవరాము నంద్యాల పట్టణంలోని తహవీలుదారు కార్యాలయం వెరనుకున్న నివర్ధి భవనములో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల కార్యక్రమములో అమె ముఖ్య అతిదిగా పాల్గొన్నాఉ,. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ సమాజములో మారుతున్న కుటుంబ వ్యవస్థ పిల్లల పెంపకము విదానాలు మరియు అదునిక జీవనశైలి తో ఏర్పడుతున్న సమపస్యలపై పోష పక్షోత్స వాలద్వారా అవగాహన క్పిస్తున్నామన్నారు. గతంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఉమ్మడి కుటుంబాలు ప్రస్తుతం తగ్గిపోవడముత వాటి స్థానములో చిన్న కుటుంబాలు (న్యూక్లియర్‌ఫ్యామిలీస్) పెరగడము వల్ల పిల్లల సంరోనలో లోటుపాట్లు ఏర్పడుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడం వల్ల పిల్లలరు డే కేర్ కేంకరదాలు లేదా ఇతరుల వద్ద ఉంచాల్సి న పరిస్తితులు వస్తున్నాయని అమె పేర్కొన్నారు,. పిల్లలఅబివృద్దిలో తొలి 1000రోజులు అత్యంత కీలకమని స్పష్టం చేస్తూ గర్భదారుణ దవ నుంచి పుట్టిన తరువాత రెండున్నర సంవత్సరాల వరకు తల్లిదండ్రులు ప్రత్యేకశ్రర్ద వహించాల్సి న అవసరముందన్నారు. ఈ ధశలో తల్లి పాలివ్వడము ప్రేమతో పెంచడము పాటలు పాడడము వంటి చర్యలు పిల్లల మానసిక మరియు నరాల అబివృద్ధికి ఎంతో దోహదవడతాయని వివరించారు. అదేవిదముగా చిన్నప పిల్లలకు పెనులు టిదీలు అదికముగా ఇవ్వడము వల్ల కంటి సమస్యలు మాట్లాడే లోపాలు సామాజిక దూరం హైపరు యాక్టివిటి వంటి సమపస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. పిల్లలతో సంభాషించడము అత్యంత అవసరమని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలలో మంచి విలువలు పెంపొందించేందుకు కథల ద్వారా

భోదన ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ సింరడెల్లా కథను ఉదాహరణగా వివరించారు. ఈ కథద్వారా దయ సహనము మంచితనకు వంటి గుణాలను పిల్లలకు సులభంగా అర్ధమయ్యేలా చేయవచ్చని చెప్పారు.

మహిళల భద్రతపై శాంతిరామ్ ఫార్మా కళాశాలలో అవగాహన సదస్సు

నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ మరియు సైబర్ నేరాల పట్ల నంద్యాల శాంతిరామ్ ఫార్మా

కళాశాలలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ జావళి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ సదస్సులో ఏఎస్పీ మాట్లాడుతు సమాజంలో పెరుగుతున్న నేరాలను అరికట్టడానికి మరియు ప్రజలు సురక్షతమైన వాతావరణాన్ని కల్పించడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మహిళా భద్రత, డ్రగ్స్ మరియు సైబర్ నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించడం కొరకు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు మత పిల్లలో అకస్మత్తుగా వచ్చే మార్పులను గమనించాలని, ఏదైన అనుమానం ఉంటే వెంటనే వారి స్నేహితుల నుండి సమాచారం తీసుకొని వారిలో మార్పు తేవాలన్నారు. సాంకేతికత పెరుగుతున్న కొద్ది సైబర్ నేరగాళ్లు కొత్త పద్దతిలో మోసాలకు పాల్పడుతున్నారని, అపరిచితులకు మీ వ్యక్తిగత వివరాలు షేర్ చేయరాదన్నారు. బ్యాంకు అధికారులు ఫోన్ కాల్స్‌చేసి ఓటిపి లేదా పిన్ కాని వ్యక్తిగత వివరాలు అడగరని గుర్తించాలని, ఎవరైన సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలన్నారు. నేర రహిత సమాజం కోసంప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్పీ తెలిపారు. పాణ్యం సి.ఐ.కిరణ్‌కుమార్‌రెడ్డి, మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం, పాణ్యం ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీదేవికి ప్రభావళి అలంకరణ..

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు పట్టణంలోని లక్ష్మీపేటలో కొలువైన శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయంలో అమ్మవారికి ప్రభావళి ని భక్తులు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.అక్షయ తృతీయ, బసవ జయంతి, శంకర జయంతి వంటి శుభ మహోత్స వాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ దేవి అమ్మ

వారికి లక్ష్మీపేటలో నివాసం ఉంటున్న యు. కె. చంద్రశేఖర్ పద్మలత (సుమలత) దంపతులు ఆలయ అభివృద్ధికి అండగా ఉండాలనే సంకల్పంతో పాటు శ్రీమహాలక్ష్మి దేవి విగ్రహం చుట్టూ ఆకట్టుకునేలా భక్తి భావం కలిగేలా ప్రభావళి ఖి ఏర్పాటు చేయించి అమ్మవారికి సమర్పించి అలంకరింప జేశారు. ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన. అభిషేక పూజలు చేశారు. ముందు రోజే అమ్మవారికి సారే తో ఒడిబియ్యం సమర్పించి మరుసటి రోజు సారెను అలంక రింప చేసి పూజలు జరిపారు. ప్రభావళి సమర్పణ మహోత్సవ పూజ కార్యక్రమాన్ని ఆలయ పురోహితులు చంద్రమోళి ఆధ్వర్యంలో జరిగాయి. అలాగే అమ్మవారి భక్తురాలు కూడా లక్ష్మీదేవి అలంకరణ సేవలో పాల్గొన్నారు. ప్రధానంగా శ్రీ లక్ష్మీదేవికి ప్రభావళి సమర్పణ మహోత్స వాన్ని తిలకించడం తో పాటు సంకల్ప పూజా కార్యక్రమాలకు శ్రీ వేద గాయత్రి అమ్మవారి ఆలయ పురోహితులు నరహరి శాస్త్రి హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి లక్ష్మీపేట కాలనీ ప్రజలు, భక్తులు తరలివచ్చి పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకునేలా ముందుకు వచ్చి అమ్మవారి దయ మనపై ఉండేలా తమ వంతు సహకారం అందించాలని కాలనీవాసులు, అమ్మవారి భక్తులు కోరుకుంటున్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ఆదోని, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : పట్టణ సరిహద్దులో గల మండిగిరి మేజర్ గ్రామపంచాయతీలోని శ్రీ చైతన్య1 ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. బుధవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం సురేష్,ఆర్ఐ రంగారెడ్డి,ప్రిన్సి పల్ గౌసియా ఖానం,ఏవో అశోక్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ప్రాథమిక విద్యలోకి అలాగే ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ఉన్నత విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయని ఆనంద వ్యక్తం చేశారు.గ్రాడ్యుయేషన్ డే ఉన్నత విద్య ప్రాధాన్యత యొక్క ప్రాముఖ్యత,క్రమశిక్షణ గల వ్యవహార శైలి పట్ల క్లుప్తంగా సూచించారు.శ్రీ చైతన్య పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కలిగించే విధంగా విద్యార్థులకు మెచ్చిన వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రదర్శనను కనపరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు మెమెంటోలను అందజేసి అభినందించారు.కార్యక్రమంలో ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్లు స్వాతి మరియు శ్రీమాల, ప్రైమరీ ఇంచార్జ్ లలిత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ధరిత్రిని కాపాడటం మనందరి బాధ్యత

బనగానపల్లె, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ధరిత్రి దినోత్సవం (ఎర్త్ డే-2026)ను ఘనంగా నిర్వహించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్

లలిత మాట్లాడుతూ ప్రపంచానికి అవసరమైన సహజ వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు సైనికుల్లా ముందుండాలని ఆమె పిలుపునిచ్చారు. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డా. జె. వసుంధర పర్యవేక్షణలో విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. మన భూమి-మన బాధ్యత" అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల్లో పర్యావరణంపై ఆసక్తి పెంపొందించేందుకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలు కూడా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

బనగానపల్లెలో మానవతా సాయానికి శ్రీకారం

బనగానపల్లె, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: కుటుంబంలో మరణం చోటుచేసుకున్నప్పుడు ఆ కుటుంబం ఎదుర్కొనే బాధ, ఆవేదనకు తోడుగా నిలవాలనే ఉద్దేశంతో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి మానవతా సాయం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బనగానపల్లె పట్టణంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో బిసి కుటుంబ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమం వివరాలను వెల్లడించారు. తన తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, కీ.శే. బిసి లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద బనగానపల్లె పట్టణంలో ఎవరైనా మరణిస్తే, ఆ కుటుంబానికి రూ.10,000 నగదు సాయం అందజేస్తామని చెప్పారు. ఈ సేవ కోసం ఏడాదికి సుమారు రూ.30 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. తాను పుట్టి పెరిగి చదివింది అన్నీ బనగానపల్లెలోనేనని, తనపై ప్రేమాభిమానాలు చూపుతున్న పట్టణ ప్రజలకు తిరిగి సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా ఈ మానవతా సాయం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సాయం బనగానపల్లె పట్టణ నివాసితులకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. పట్టణంలో ఎవరైనా మరణించినప్పుడు, వారి కుటుంబ సభ్యులు లేదా రక్త సంబంధీకులు తమ కార్యాలయాన్ని సంప్రదించి, మృతుని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు పూర్తి వివరాలు సమర్పిస్తే సాయం అందజేస్తామని తెలిపారు. మృతుని వయస్సుతో సంబంధం లేకుండా ఈ సాయం అందుతుందని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల తర్వాత కార్యాలయంలో సంప్రదించవచ్చని, అవసరమైతే తెలిసినవారి ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. బిసి కుటుంబ అభిమానులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలకలూరులో పోషణ పక్వాడ

రుద్రవరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిలకలూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంగన్వాడీ కార్యకర్త బీబీ పిల్లల తల్లులతో పోషణ పక్వాడ కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల తల్లులు పిల్లలకు పౌష్టికహారాన్ని తినిపించాలని జంక్‌ఫుడ్ వంటి పిల్లలకు హాని కలిగించే ఆహారపదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. అటువంటి ఆహారపదార్థాలు తినడం ద్వారా పిల్లల్లో ఆరోగ్యసమస్యలు వస్తాయన్నారు. పిల్లల అలవాట్లను మార్చేందుకు పిల్లలతో కొద్దిసమయాన్ని వారికి కేటాయించి వారి ఆరోగ్యంపై శ్రద్ధచూపాలన్నారు. ఈకార్య క్రమంలో అంగన్వాడీ అయా, పిల్లల తల్లులు ఉన్నారు.

ఉగ్రసేనారెడ్డి చల్లని సేవ

అవుకు రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: వేసవికాలం వేళ మండుతున్న ఎండలకు తోడు, బాటసారుల దాహార్తిని తీర్చడం కన్నామిన్నైనన సేవ లేదని అవుకు మేజర్ గ్రామ పంచాయితీ మరోసారి చాటిచెప్పింది. మంత్రి బీసీజనార్థన్‌రెడ్డి దిశానిర్దేశంలో అవుకు మండల టీడీపీఅధ్యక్షులు ఉగ్రసేనా రెడ్డి ఆద్వర్యంలో బుధవారం చలివేంద్రాని ్న ప్రారంభించారు.కూటమి నాయకులు, కార్యకర్తలు పంచాయితీ సిబ్బంది భాగస్వాములై ప్రజల పట్ల తమకున్న బాధ్య తను నిరూపించుకున్నారు.చల్లని తాగునీరు అందిస్తు బాటసారుల కళ్లల్లో ఆనందాన్ని నింపడమే ఈకార్య క్రమ ఉద్దేశ్యం.

టిడిపి కార్యకర్త మృతి.. పలువురు సంతాపం..

చాగలమర్రి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాలుమర్రిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్త దేవరకొండ నడిపి వెంకటేశ్వర్లు (65) అనారోగ్య కారణంగా బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నంద్యాల పార్లమెంటు బీసీ సెల్ స్పోక్ పర్సన్ చల్ల నాగరాజు యాదవ్ తదితరులు మృతిచెందిన నరసింహుని మృతదేహానికి పూలమాలలు వేసి

సంతాపం తెలిపారు. ఈయన వెంట ఓబులేసు, పీరయ్య, నరసింహుడు, చిన్న నరసింహులు ఉన్నారు.

పనికి వద్దు.. బడి ముద్దు..

చాగలమర్రి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: చాగలమర్రి మండలం నగళ్ళపాడు గ్రామంలోని మండల పరిషల్ ప్రాథమిక పాఠశా ఉపాధ్యాయుల,విద్యార్థులు కలిసి బుధవారం బడి పిలుస్తోంది కార్యక్రమంపై గ్రామంతో ర్యాలీ నిర్వహించారు. పనికి వద్దు బడి ముద్దు అని బడీడు పిల్లలు అందరూ బడిలో ఉండాలని

ర్యాలీ నిర్వహించారు. పిఎస్ దావూద్ మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గౌరవమని, చదువు తోనే బంగారు భవిష అంటూ నినాలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

పెద్దమ్మ చిన్నమ్మ తల్లి దేవరలో నాయకులు సందడి

డోన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : డోన్ మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ శ్రీ పెద్దమ్మ శ్రీ శ్రీ చిన్నమ్మ తల్లి గ్రామ దేవర కార్యక్రమంలో నాయకులు సందడి చేశారు అందులో భాగంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తనయుడు కోట్ల రాఘవేందర్ రెడ్డి గ్రామానికి చేరుకొని పెద్దమ్మ చిన్నమ్మ అమ్మవార్లకు పూజలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ

గ్రామ ప్రజల శ్రేయస్సు మరియు డోన్ నియోజకవర్గ ప్రజల సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు గ్రామ దేవతల పట్ల ప్రజల విశ్వాసం ఐక్యత గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఎల్లప్పుడు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన వెంట ధర్మారం సంజీవుడు జిల్లా ఉపాధ్యక్షులు సలింద్ర శ్రీనివాస్ యాదవ్ సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీరాములు శీలం భాస్కర్ నాయుడు ఉడుములపాడు నాగేంద్ర కాంత్ రెడ్డి జయదేవ్ సీమ సుబ్బారెడ్డి ఎల్ఐసి శ్రీరాములు శ్రీధర్ బట్టు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బుగ్గన కుటుంబం అండగా ఉంటుంది

డోన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : డోన్ నియోజకవర్గంలో వైసీపీలో ఉండి మృతి చెందిన వారికుటుంబాలకు బుగ్గన కుటుంబం అండగా ఉంటుందని మాజీమంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి అన్నారు బుధవారం పట్టణంలోని 14వ వార్డులో ఉన్నటువంటి జనరల్‌సెక్రెటరీ శ్యామ్ గారి తండ్రి

జాకబ్ పాల్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు వైసిపి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని తెలిపారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అపోహలు నమ్మవద్దండి..

డోన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ; పాత వీడియో తీసుకొని ఇప్పుడే గ్యాస్ ను గ్యాస్ లీక్ చేసి సిలిండర్లకు నింపి అక్రమంగా సంపాదిస్తున్నారని ఫేక్ వీడియోలు చూపించి ప్రజలను ఇబ్బందులకు పెట్టే విధంగా ప్రచారాన్ని అపోహలను నమ్మొద్దని భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ రాజా విజయ్ కుమార్ అన్నారు బుధవారం డోన్ పట్టణ లోని భారత్ గ్యాస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా

ప్రజలకు సేవలు అందిస్తున్నానని ఎప్పుడు ఇటువంటి సమస్యలు రాలేదని కరోనా సమయంలో డెలివరీ బాయ్స్ చేసిన తప్పు వీడియోని ఇప్పుడే జరిగినట్లు చూపించి ప్రజలలో ఆందోళన కలిగించే విధంగా చేయడం మంచి పద్ధతి కాదని తెలిపారు దాదాపు రెండు నెలల పాటు యుద్ధం జరుగుతున్నప్పటికీ గ్యాస్ సిలిండర్లు తక్కువగా ఉన్నప్పటికీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ప్రజల తప్పుడు వీడియో ను నమ్మవద్దని గ్యాస్ సిలిండర్ల వల్ల ప్రజలు కు అనుమానం వస్తే తూకం వేయించుకొని సిలిండర్ను తీసుకోవచ్చని తెలిపారు తన పైన తప్పుడు వీడియో ప్రచారం చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం

కౌతాళం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: కౌతాళం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ అమ్రేష్ అధ్యక్షత వహించగా, ఎంపీడీవో గోపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సమావేశం లో మండలంలోని ప్రధాన సమస్యలపై చర్చిం

చారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, విద్యుత్ సమస్యలు, వ్యవసాయ ఇబ్బందులు, బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అలాగే విద్యా వ్యవస్థపై కూడా చర్చ జరిగింది. కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఆహారం తీసుకోవడంలో ఆసక్తి చూపడం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక కౌతాళం మండలంలో మోడల్ స్కూల్, బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సభ్యులు కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అయితే సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, పై అధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీపీ అమ్రేష్, సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు కోరారు. మండల అభివృద్ధికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. తాసిల్దార్ రవిచంద్ర, కో ఆప్షన్ నెంబర్ మాబు సాబు, టిప్పు సుల్తాన్,బుజ్జి స్వామి, మారెప్ప,ఎంపీటీసీలు,విద్యుత్ అధికారి,వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

బాలికలు తైక్వాండలో ఉన్నతస్థాయికి చేరాలి

– ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని అలాగే తైక్వాండోలో ఉన్నతస్థాయికి చేరుకొని మంచిపేరు సంపాదించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

బుధవారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో తైక్వాండలో సెల్ఫ్‌డిఫెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హాజరయి మాట్లాడుతూ తైకా ్వండలో అడపిల్లల సంరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పుడు తైకా ్వండో నేర్చుకున్నాం కదా అని వదిలేయకుండా ఉన్నత స్థానాలకు వెళ్లాలని స్టేట్ లెవెల్‌లో, నేషనల్ లెవెల్‌లో రాణించాలన్నారు. అడపిల్లలు అన్నిరంగాల్లో ముందుంటారని సమాజానికి తెలియజేయాలని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో తైకా ్వండో ఆళ్లగడ్డ ఖచ్చితంగా వరల్డ్ రికార్డు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తైకా ్వండో నేరు ్చకునే అడపిల్లలకు మేం అండగా ఉండి వారిని ప్రోత ్సహిస్తామన్నారు. డిఎస్పీ శ్రీనివాసరావు, పట్టణ సిఐ నాగరాజారావు, ఎస్ఐ చిన్నపీరయ్య, ఎంఈవో శోభా వివేకావతి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాల్గొన్నారు.

మండుతున్న..ఎండలు..!

(మొదటి పేజీ తరువాయి) : కనీస స్థాయిలో చలివేంద్రాలు ఇతర చలవ పందిల్లు లేక ఎండకు అల్లాడిపోతున్నారు. పట్టణ ప్రాంతంలో కార్యాలయాలు, ఇళ్లలో తప్పితే బయట ప్రాంతాలు పగటి సమయాల్లో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉంటున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సరైన వసతులు లేక చెట్ల కింద గుడిసెల్లో నివాసముండే వారి పరిస్థితి మరి దారుణంగా ఉంది. వారు తరచుగా ఎండ దెబ్బకు గురవుతున్నారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ తో పాటు, ఇతర వైద్య సహాయం అందిస్తున్నారు. అయినప్పటికీ కొందరు తీవ్ర అనారోగ్యం బారిన పడుతూనే ఉన్నారు. మనుషుల పరిస్థితి ఇలా ఉంటే ఇక పశుపక్షాదుల పరిస్థితి మరి దారుణంగా ఉంది. ముఖ్యంగా ఆహారపరమైన గడ్డి దొరకడం లేదు. ఇక నీరు తాగేందుకు పశువులకు, పక్షులకు సరైన ఏర్పాట్లు లేకపోవడం సమస్యగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో, అటవీ ప్రాంతాల్లో పశుపక్షాదులకు నీటిని అందించేందుకు ప్రత్యేకమైన తొట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ జిల్లాలో అలాంటి సౌకర్యాలు నామమాత్రంగానే ఉన్నాయి. అంతేగాక వాగులు, వంకలు, గుంటల్లో మీరు అడుగంటి పోయింది. ఈ పరిస్థితులలో పశుపక్షాదులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఏది ఏమైనా ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా ప్రకటనలు చేస్తూనే ఉన్నాయి. వాటితోపాటు తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నాయి. ప్రజలు కూడా ఎండకు తిరగకుండా తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కొత్తపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే రీ సర్వే ప్రధాన ఉద్దేశమని కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి అన్నారు. ఆమె బుధవారం మండల పరిధిలోని గోకవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టులో భాగంగా రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో

భూమిపూజ నిర్వహించి గ్రౌండ్ టు థింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వేతో భూ రికార్డుల శుద్ధి జరిగి రైతులకు స్పష్టమైన హక్కులు కలుగుతాయన్నారు. రీ సర్వేను పూర్తిగా పారదర్శకంగా చేస్తామన్నారు. సుదీర్ఘకాలంగా హద్దులు తదితర సమస్యలకు సర్వేలో వేగంగా పరిష్కారం ఉంటుందని చెప్పారు.గ్రామాల్లో రైతులు భవిష్యత్తులో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రీ సర్వే నిర్వహిస్తుందన్నారు. రైతులు సహకరించాలని వారి భూములు, పొలాల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు. సర్వే పూర్తియిన తరువాత రైతులకు కొత్తపట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. మండల సర్వేరు రాజశేఖర్, గ్రామ విఆర్వో శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో మాన్యంభూముల కౌలు వేలం పాట

– వేలంపాటలో తగ్గిన ఆదాయం

కొత్తపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండల కేంద్రం కొత్తపల్లి తాండవ మల్లేశ్వరస్వామి ఆలయం, శ్రీఆంజనేయస్వామి ఆలయం ఈరెండు ఆలయాలకు చెందిన భూములను బుధవారం కౌలుకు వేలంపాట వేయగా రూ.6.36 లక్షలు

ఆదాయం వచ్చినట్లు ఈవో కార్తీక్ అన్నారు. మండల కేంద్రంలోని ఈ రెండు ఆలయాలకు చెందిన భూములు సుమారు 58 ఎకరాలు ఒకసంవత ్సర కాలానికి వేలంపాట వేసినట్లు ఈవో కార్తీక్ తెలిపారు. ఈవేలం పాటలో రూ.6.36 లక్షలు ఆదాయం వచ్చిందని పొలం దక్కించుకున్నవారు వచ్చే మార్చినెల చివరి వరకు సాగుచేసుకునేందుకు హక్కు ఉంటుందన్నారు. **వేలం పాటలో తగ్గిన ఆదాయం:** ఈభూములకు గత ఏడాది వేలం పాట నిర్వహించగా రూ.6.76 లక్షల ఆదాయం వచ్చిందని దాంతో పోలిస్తే గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.40 వేలు ఆదాయం తగ్గిందన్నారు. ఈ వేలం పాటలో దేవాదాయశాఖ వారు గ్రామపెద్దలు, పాట దారులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న రిజొనెన్స్‌పై చర్యలు తీసుకోవాలి

కర్నూలు విద్య, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా కేంద్రంగా అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న రిజొనెన్స్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు రీజినల్ ఇంటర్మీడియట్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రిజొనెన్స్ కళాశాల నిర్వాహకులు

భారీగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి తల్లిదండ్రులను, విద్యార్థులను తప్పుదోవపట్టిస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని వివరించారు. అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడపడం చట్టవిరుద్ధమని ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల విజ్ఞప్తిని స్వీకరించిన ఆర్ఐవో సంబంధిత కళాశాలకు షోకాజ్ నోటీసు జారీచేస్తామని పూర్తిస్థాయి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థి సంఘాల నాయకులు ఆర్‌విపిఎస్ అధ్యక్షుడు రవికుమార్, ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎద్దుపెంట అంజి, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు భరత్‌కుమార్, ఆనంద్ బాబు పాల్గొన్నారు.

గాలివాన భీభత్సం.. నిలిచిన రాకపోకలు

రుద్రవరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: గాలివాన భీభత్సంతో మండల పరిధిలోని అయా గ్రామాల్లో హఠాత్తుగా కురిసిన గాలి వానతో విరిగిన వృక్షాలు రోడ్డుకు అడ్డుగా పడడంతో ప్రయాణికులు చాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలోని అయా గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో గ్రామాల్లో వృద్ధులు, చిన్నారులు, ఇబ్బందుల పడ్డారు. మండలంలో చేతికందవచ్చిన వరిపంట

నేలకొరగడంతో రైతన్నలు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. గాలివానకు విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. బుధవారం కురిసిన వర్షంతో ఒకవైపు నష్టం కలిగిస్తున్నా మరో వైపు వాతావరణం చల్లబడడంతో చిన్నారులకు, వృద్ధులకు ఉపశమనం లభించినట్లయింది. గాలివర్షానికి మూగజీవాలకు రైతులకు ఎంతో కష్టపడి తోలుకున్న పశుగ్రాసం వర్షానికి తడవాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు వరిధాన్యం పొలాల్లో, రోడ్ల వెంట అరబెట్టుకున్న ధాన్యం అకాలవర్షంతో తడిసి ముద్దయింది.

ఎన్‌సీసీ గ్రూప్‌స్థాయిలో ఉత్తమ క్యాడెట్‌గా అఖీల్ రాఘవ సాయి, ప్రణీత్‌ల ఎంపిక

కర్నూలు విద్య, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఎన్‌సీసీ గ్రూప్‌స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ క్యాడెట్‌గా అఖీల్ రాఘవ సాయి, ప్రణీత్‌లు ప్రతిభ కనబరిచి బెస్ట్ క్యాడెట్ అవార్డును గెలుచుకున్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్‌స్థాయి ఎంపికల్లో డ్రిల్, ఫైరింగ్, రాత పరీక్ష మరియు వ్యక్తిత్వ వికాస

విభాగాల్లో నిర్వహించిన కఠినమైన పరీక్షల్లో మాంటిస్సోరి స్కూల్‌కు చెందిన అఖీల్ రాఘవ సాయి మొదటి, రెండవస్థానాల్లో నిలిచారు. ఈవిజయం పాట్ల ప్రిన్సిపాల్ రామజ్యోతి, ఎన్‌సీసీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాటలపు ఎన్‌సీసీ కమాండర్ ఎల్‌టి శశికుమార్ మాట్లాడుతూ క్యాడెట్ల క్రమశిక్షణ, పట్టుదలే వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని కొనియాడారు. విజేతలుగా నిలిచిన క్యాడెట్‌కు మెడల్స్ ప్రశంస పత్రం, రూ.4,500లు, రూ.3,500ల చొప్పున అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు విజేతలను అభినందించారు.

స్వీయ గణన నమోదు ప్రక్రియ

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వీయ గణన నమోదు ప్రక్రియను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ బుధవారం ప్రారంభించారు. ఆమె పట్టణంలోని తమ నివాసంలో తమ వివరాలను కంప్యూటర్ యాప్ ద్వారా స్వీయ గణన నమోదుచేసుకొని అందరికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ నమోదుచేసుకునేందుకు

ప్రతిపౌరుడు ముందుకురావాలని ఆమె తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ కిశోర్ తదితరులు ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేశారు.

చికిత్సలో ఉన్న కౌతాళం వాసిని పరామర్శించిన చెన్న బసప్ప

కౌతాళం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: కర్నూలులోని ఓమిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కౌతాళం మండలానికి చెందిన టిడిపి కార్యకర్త బోయ రామాంజినిని మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, పరామర్శించారు. బుధవారం ఆసుపత్రికి వెళ్లిన ఆయన, ఐసీయూలో ఉన్న రామాంజిని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ

సభ్యులతో మాట్లాడారు. టిడిపి పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని, జిల్లా మాజీ అధ్యక్షుడు తిక్క రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

భూగర్బ జలాలను పెంచేందుకు జలదార జలహారతి

కోవెలకుంట్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఖరీఫ్ సీజన్‌లో వర్షలు తక్కువగా ఉంటాయనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన జలదార. జలహారతి భూగర్బ జలలానే పెంచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఉపాది హామీ పథకము ఎపిఒ శ్రీకళ చెప్పారు. బుదవారము ఉదయం11 గంటలకు యంపిపిబీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన మండల సర్వసభ్య సమావేషము నిర్వహించారు.ఇందులో యంపిడిఒ వరప్రసాదరావు అజెండా ప్రకారము అయాశాఖల పనితీరు వివరించాలని కోరగా ఉపాది హామీ పథకము ఎపిఒ శ్రీకళ సమాదానము ఇస్తు రాబోవు కాలంఅంటే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ జూన్ జూలై మాసాలు వర్షాలు సకాంలో అనుకూలించవని చెప్పారు. అందెకే ఉపాది మామీ పథకము ద్వారా జలదార, జలమారతి పథకాన్నిఇ ఉద్రుతముగా చేస్తున్నామని దీనివల్ల భూమి మీద పడ్డవర్షపు చుక్కను వడిసి పట్టి భూగర్బ జలాలు పెంచడానికి జలమారతి, జలదార కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. అలాగే నీటి కుంటు,చెరువులు వీలైనంత వరకు నింపుతున్నామని చెప్పారు.ఉపాది మామీ పథకము వచ్చే మే నెల నుండి పేరు మార్చుతున్నారనిచెప్పారు. ఈ పథక ములో కూలీపోటోలో గతంలో గ్రూపుగా తీసేవారనికాని కొత్త నిబంద నల ప్రకారము ప్రతి కూలీలకు సంబందించి పోటో ఉదయంతో పీటు తిరగి ఇంటికి వెళ్లు సమయంలో తీయాల్సి ఉంటుందని చెప్పారు. అర్‌డబ్యుయస్ ఎఈ సమాదానము ఇస్తు మన మండంలో నీటిని రవాణా చేయాల్సిన అవసరము లేదని చెప్పారు.అలాగే బనగానపల్లె నియోజక వర్గంలోని 5మండలా అన్ని గ్రామలకు అవుకు రిజ్వాయరు నీటిని సరఫరా చేసేందుకు రూఐ 510 కోట్లు మంజూరు అయిందని ఎఈసాయి చెప్పారు. పంచాయితీరాజ్ విషయంపై చర్చకు రాగా ఎఈ భాష సమాదానము ఇస్తు కోవెలకుంట్ల లో 3.5కోట్లు నిదులు విడుదల కాగా నేటి వరకు 20 పనులు పూర్తి అయ్యాయని చెప్పారు మరో 1.5కోట్లు విడుదల కానుందని చెప్పారు. పశెఉపసంవర్ధక శాఖపై రచ్చకు రాగా డాక్టరు నవీన్ సమాదానము ఇస్తు పశువులకు భయంకరమైన వ్యాదులు ప్రభలే అవకాశము ఉందని ఈ వ్యాదులు మనుషులకు సోకవచ్చని చెప్పారు,.అందుకే అవ్యాదులు ప్రభలకుండా ముందే టీకాలువేయించాలని చెప్పారు. పశువులను వేసవి మేత మేపడానికి తీసుకెళ్లి 10గంటల లోనే ఇంటికి చేర్చాలని చెప్పారు.ఈకార్యక్రమంలో అన్నిశాఖల అదికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

హొలహర్వి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని ఏఓ జిలానీబాషా అన్నారు. బుధవారం మండలకేంద్రమైన హొలహర్విలోని రైతుసేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి సారవంతం పెరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రైతులు రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వాడడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సేంద్రియ ఎరువులు తయారీ, తదితర ప్రయోగాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారులు విద్యాసాగర్, ఏఈఓ శ్రీకాంత్, రాజేశ్వరి, ఆయా గ్రామాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైంది

కోడుమూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ః ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైందని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు అన్నారు. బుధవారం పాఠశాలల్లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కె. గౌరమ్మ పదవీవిరమణ చేశారు. పాఠశాలల్లో పాఠశాల అధ్యాపకబృందం ఆధ్వర్యంలో పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేసే అధ్యాపక బృందం, ప్రధానోపాధ్యాయులు అంతా ఇక్కడకు వచ్చి పదవీచ్యుతులైన గౌరమ్మకు శాలువలు పూలమాలలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు ప్రసంగించారు. ఆ తరువాత పదవీ విరమణ గ్రహీత గౌరమ్మ ప్రసంగించారు. రిటైర్డు ఎంఇవో కైమూరు భాష, ఆయా పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు జి.అనీతకుమారి, కె.ఎల్లయ్య, బి.క్రిష్ణమూర్తి,సోమశేఖర్, విరూపాక్షమ్మ, ఆదాంషఫి, ఉస్మాన్ సాహెబ్, ఎల్లారెడ్డి, రత్నానాయక్, బి.శ్రీనివాసరెడ్డి, ప్రసన్నజ్యోతి, అరుణ, షాహిదా, లక్ష్మీదేవి, జరీనాభేగం, తిరుమలరెడ్డి, కిశోర్, శిల్ప, నవీనపాటి, సి.జె స్వామి, సౌందర్యశిల్ప, వీరప్రసాద్, విజయలక్ష్మీ, బషీర్‌ఖాన్, ఎ.పుల్లయ్య, జి.రవి, జి.క్రిష్ణమోహన్, కుమార్‌నాయుడు, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీనివాసయాదవ్, రాజేశ్వేరీ, ఉషారాణి, రమేష్, రమావెంకటేశ్వర్లు, అమృతవాణి, పాఠశాల నాన్ స్టాఫ్ టీచింగ్ సిబ్బంది గాజులక్రిష్ణమోన్, కుమార్ నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా సుంకులమ్మదేవి, యల్లమ్మదేవి కుంభోత్సవం

హొళగుంద, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; మండలంలోని మార్లమడికి గ్రామంలో బుధవారం శ్రీ సుంకులమ్మదేవి, శ్రీ యల్లమ్మదేవి కుంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఊరి దేవర కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, టీడీపీ సీనియర్ నాయకులు యారిస్వామి, దిద్ది నాగప్ప, దీదీ మల్లయ్య, రామంజి, బగోడి రాము, సింధువాళం మల్లి, తెలుగు యువత అధ్యక్షుడు వీరేష్, సూరన్న పాల్గొన్నారు. దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి విచ్చేసిన టీడీపీ నాయకులను గ్రామస్తులు సన్మానించారు. - **వివాహ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ :**

మండలకేంద్రమైన హొళగుందలో ముల్లా తన్వీర్ కుమారుడి వివాహ మహోత్సవ వేడుకల్లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి, రఫిక్, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మోయిన్, టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు వీరేష్, సింధువాలం మలి గోవర్ధన్, మల్లి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. టీడీపీ మండల ప్రధానకార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

చికిత్స పొందుతు వృద్దురాలు మృతి

కోవెలకుంట్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన రత్నమ్మ(81) అనే వృద్దురాలు అసుపత్రిలోచికిత్స పొందుతు మృతి చెందినట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయన తెలిపాన వివరాల మేరకు ఇందిరమ్మ కాలనీకి చెందిన రత్నమ్మ (81) ఈ నెల 17వ తేది ఇంటి వంట చేస్తుండగ చీరకు నిప్పు అంటుకుని తీవ్ర గాయాలు పాలు అయింది.కర్నూలు ప్రభుత్వం అసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుదవారము సాయంత్రము మృతి చెందినదని యస్ఐ చెప్పారు.అమె కుమారుడి పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకున్నామని యస్ఐ తెలిపారు.

వేతనాలు అందక ప్రైవేట్ కలెక్షన్ ఏజెన్సీ కార్మికుల ఇబ్బందులు

దేవనకొండ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; ఏపీఎస్‌పీడీసీఎల్‌లో పనిచేస్తున్న ప్రైవేట్ కలెక్షన్ ఏజెన్సీ కార్మికులకు వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పత్తికొండ సబ్‌డివిజన్‌లో ఐదు మంది దాకా ఉన్నారు, వీరికి గతేడాది జూలై నెల నుంచి వేతనాలు అందడం లేదు. దీంతో వారు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. తమ సేవలను వినియోగించుకున్న ప్రభుత్వం తమకు సకాలంలో వేతనాలు అందించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. సకాలంలో వేతనాలు అందించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో తాము ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

శుభకార్యాయానికి వెలితే ఇక్కడ అశుభం జరిగింది

: పెళ్లికి వెళ్లితే ఇల్లు గుళ్లైంది

నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్తప్రతినిధి : శుభకార్యాయం ఉందని వెళ్లి ఇక్కడ ఇంటి వద్ద అశుభం చోటు చేసుకుంది. బందువుల వివాహము ఉందని ఇంటికి తాళం వేసి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇళ్లు గుల్లఅయిన వైనం మండలపరిదిలోని పాండు రంగాపురములో చోటు చేసుకుంది. వివరలోకి వెళ్లితే మండల పరిదిలోని పాండురంగాపురము గ్రామంలో కృష్ణారెడ్డి అనే వ్యక్తి బందువుల వివా హానికి బెంగుళూరు వెళ్లడము జరిగింది. దీనిని పసిగట్టి దుండగులు ఇంటి తాలాలు పగుల గోట్టి ఇంటితో ఉన్న 37 తులాల బంగారు కిలోవెండి రూ 100000 నగదను ఎత్తుకెళ్లారని పోలీసుకు పిర్యాదు చేయగా తాలూక పోలీసులు రంగప్రవేషముచేసి క్యాటీంసహాయంతో ఆదారాలు సేకరిస్తున్నారు.

వన్‌స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు భద్రత, రక్షణ

ఆదోనిలీగల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; ఆదోని ఏరియా ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటైన వన్‌స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు పూర్తి స్థాఇలో భద్రత రక్షణ లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి అన్నారు. బుధవారం ఆయన వన్‌స్టాప్ సెంటర్‌కు చేరుకుని అక్కడ ఆదవలో ఉన్న మహిళలకు అందిస్తున్న సేవలు,గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, బాలికలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్ అపహరణ, సైబర్‌నేరాలు తదితర సేవలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వన్‌స్టాప్ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వన్‌స్టాప్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందించి వారికి తక్షణం రక్షణ కల్పించి న్యాయం జరిగేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అలాగే ఆదోని సబ్‌జైలును తనిఖీ నిర్వహించారు. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలు శిక్షానంతరం బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. సబ్‌జైలులో ఖైదీలకు అందుతున్న సేవలను పరిశీలించారు. జడ్జితో పాటు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి యజ్ఞ నారాయణ, డీసీపీఓ శారద, జైలు సూపరింటెండెంట్ నజీర్ అహ్మద్, జైలు విజిటింగ్ అడ్వకేట్ రాజేంప్రసాద్, లోక్ అదాలత్ సిబ్బంది రమాదేవి, మేరమ్మ పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే కేఈ

పత్తికొండ,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: స్తానిక వెలుగు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ వివిఓ లకు సామ్‌సాంగ్ 5జి పోన్లను పంపిణి చేశారు. పత్తికొండ, వెల్దుర్తి, తుగ్గలి, క్రిష్ణగిరి,మండలాలలో పని చేస్తున్న బుక్ కీపర్లకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతు పేదరిక నిర్మూలన సంస్థ ప్రభుత్వ పథకాలు ప్రజలకు పని చేస్తున్న బుక్ కీపర్లు పనులు సులభతరంగా చేయుటకు ఉపయోగపడుతాయని ఆయన తెలిపారు. మండల సమైఖ్య అధ్యక్షురాలు సరోజ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వే పనులు వేగవంతము చేయాలి

నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్తప్రతినిధి : జిల్లా కొనసాగుతున్న భూరీ సర్వే పనులను నిర్ణిత గడువులోపు సమర్దవంతముగా పైర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. రీ సర్వేకుసంబందించి న ఫేజ్ 1నుండి ఫేజ5 వరకు ఉన్న అన్నిదశలనువేగవంతము చేసి పను పురోగతిని నిరంతరము పర్యవేక్షించాలని అమెఅదేశించారు. కలెక్టరేట్‌లోని పిజేఆర్‌యస్ ని ఎల్ఐసి వీడియో కాన్ఫరెన్సుహాల్లో అర్డిలో తహాశీలుదారులు విఆర్‌ఓలు విలేజ్ సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టరు సమీక్ష సమావేషము నిర్వహించారు. సర్వే ఎడి శ్రీరామ్‌మోహన్‌తో పాటు సంబందిత సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిస్కారం కోసం సమగ్రకార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తుందని తెలిపారు. భూసంబందిత వివాదాలు అడ్డంకులుతోణమే పరిస్కరించే విదముగా అన్ని స్థాయిలల్లో అదికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రక్రియను అత్యతం ఖచ్చితత్వం తో నిర్వహించాలని ఫిల్డ్‌స్థాయిలో వాస్తవ పరిస్థితులను సరిగ్గా నమోదు చేయడము ద్వారా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు.

మహిళల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మద్దికెర, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; మహిళల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెరవలి గ్రామంలో మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు, డీఎస్పీ వెంకటరామయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహిళలకు కూటమి ప్రభుత్వంలో అత్యధిక భద్రత కల్పించి, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారికి కఠిన చట్టాలను అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే మహిళలు క్షణికావేశానికి గురికాకుండా ఆలోచించి వారి యొక్క జీవితాన్ని మెరుగు పరుచుకోవాలన్నారు. రూరల్ సీఐ పులిశేఖర్, జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున, మద్దికెర ఎస్ఐ హరిత, పారా చిట్టిన్న, పురుషోత్తంచౌదరి పాల్గొన్నారు.

దళిత క్రైస్తవుల గర్జన పోస్టర్లను విడుదల చేసిన ఎం.పి

నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: స్తానిక ఎం.సి. కార్యాలయంలో బుదవారం మే 9న ఎస్పీజీ గ్రౌండ్ రైడర్ మెమోరియల్ హాల్ నందు నిర్వహించబోయే దళిత క్రైస్తవుల గర్జన పోస్టర్లను నంద్యాల ఎం.పి. బైరెడ్డి శబరి విడుదల చేశారు. ఇటీవల సుప్రీం కోర్టు దళిత క్రైస్తవుల మత స్వేచ్ఛ విషయంలో ఇచ్చిన తీర్పు నేపథ్యంలో నిర్వహించబోతున్న ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, క్రైస్తవ మతపెద్దలు హాజరవుతున్నారని, కావున దళిత క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

రాతనలో ముమ్మురంగా ఉపాధి పనులు

తుగ్గలి,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: మండల పరిధిలోని రాతన గ్రామంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. మంగళవారం ఈ పనులను ఏపిఒ రామకృష్ణ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో కూలీలు చేస్తున్న పనుల నాణ్యతను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి తీవ్రత దృష్ట్యా కూలీల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. కూలీలు ఉదయాన్నే పని ప్రదేశానికి చేరుకోవాలి, ప్రతి పనిలోనూ నాణ్యత పాటించాలని, నిభంధనల ప్రకారం పనులు చేస్తేనే పూర్తిస్థాయి వేతనం అందుతుందని స్పష్టం చేశారు. పని ప్రదేశంలో ఎండ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనువాసులు, సీనియర్ మేటీలు రవి, దేవేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశంకర జయంతి, సామూహిక ధర్మోపనయనములు

నందికొట్కూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ గాయత్రి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శంకర జయంతి మరియు వటువులకు ధర్మోపనయనములు మహాక్షత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 21 న ఉదయం 10 గంటలకు ఆలయ అర్చకులు కె.ప్రసాదరావు ఆధ్వర్యంలో శ్రీ శంకరాచార్యుల వారికి అభిషేకం, అర్చన, మంగళవారతి తీర్థప్రసాదాలు అందజేశారు. 22వ తేదీ బుదవారం ఉదయం ఏడు గంటలకు సామూహిక ఉపనయనం కార్యక్రమంలో భాగంగా 10.45 గంటలకు సుమూర్తం నందు వటువులకు ఉపనయనం గావించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సి.సురేష్‌కుమార్, అధ్యక్షులు వై.బాలకృష్ణ, ఉపాధ్యాక్షులు కె.మురళీమోహన్, కార్యదర్శి కె.రాజశేఖర్‌రావు, కోశాధికారి కె.అచ్యుత్‌రావు పాల్గొన్నారు.

26న ఛలో అనంతపురం

ఆలూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: బీసీల హక్కుల సాధన కోసం ఈ నెల 26న నిర్వహిస్తున్న ఛలో అనంతపురం జయప్రదం చేయాలని వైసిపినాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్తానిక కార్యాలయంలో బీసీ గళం కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌నాయుడు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, మండల పార్టీ కన్వీనర్ లక్ష్మిరెడ్డి, నాగేంద్ర, ఆనంద్, ధనుంజయ, సాయి, మల్లప్ప, వీరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బాల సదనం తనిఖీ చేసిన జడ్జి

పత్తికొండ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: పట్టణంలోని బాల సదనం ను జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి జిల్లా జడ్జి శేషాద్రి తనిఖీ చేశారు. బుధారం జరిగిన ఈ కార్యక్రమంలో బాలసదనంలో తల్లిదండ్రులు లేని ఆడపిల్లలు, ఒకరు ఉండి ఒకరు లేక నిరుపేద కుటుంబాల ఆడ పిల్లల కొరకు ఏర్పాటు చేయబడిందని ఇందులో పిల్లలకు మెను ప్రకారం ఆహారం, వసతులు ఎలా ఉన్నాయని జడ్జి చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. పత్తికొండ సివిల్ జడ్జి జ్యోషణ, జిల్లా కో-ఆర్డినేటర్ శారద, రూరల్ సి.ఐ. పులిశేఖర్,, సూపరిండెంట్ వసంత, నాగేశ్వరమ్మ, మాధవిచ రత్నమ్మ పాల్గొన్నారు.

పాఠశాల ఆక్రమణపై డిప్యూటి డిఈఓ విచారణ

ఆలూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: మండలంలోని మనెకుర్తి గ్రామంలో ప్రభుత్వ మండలపరిషత్ ఆదర్శ పాఠశాల స్థలం ఆక్రమణ పై డిప్యూటి డిఈఓ రాజేంద్రప్రసాద్ బుధవారం విచారణ చేపట్టారు. గ్రామంలోని పాఠశాలలో 65మంది విద్యార్థులు చదువు కుంటూ పాఠశాల ఆవరణం లోనే అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు చదువుకుం టన్నారు. అప్పటి దాతలు కేటాయించిన స్థలాన్ని స్తానికులు పాఠశాల చుట్టు ఆక్రమణకు గురి అవుతుండ డంతో స్తానిక నివాసి సంభంధిత మండల, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించక పోవడంతో కలెక్టర్, ఆర్జేడి, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల భవిషత్‌ను కాపాడాలని ఫిర్యాదు చేయగా అధికారుల ఆదేశాలతో డిప్యూటి డిఈఓ, ఎంఈఓ-2చిరంజీవిరెడ్డి, పాఠశాలను సందర్శించి ఆక్రమణకు గురైనా స్థలంలో ఇళ్ళు నిర్మాణం చేపడుతున్నట్లు తెలుసుకున్నారు. సర్వేయర్‌ను పాఠశాల స్థలాన్ని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఇంటి నిర్మాణం చేపడుతున్న వారి డాక్యుమెంట్లు లేనందున పూర్తి వివరాలతో పై అధికారులకు నివేదిక ఇస్తామని వారు తెలిపారు. వీఆర్వో ఆనంద్, సర్వేయర్ వీరేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో ఆరోగ్యాన్ని కాపాడుకోండి

కోసిగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఎం.వరప్రసాద్ సూచించారు. బుధవారం ఏఓ వరప్రసాద్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ బి.ఆంజనేయ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతులపై కోసిగి మండలంలోని రైతుసేవా కేంద్రం సిబ్బందికి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలకరి చినుకులకు ముందు సూర్యుని ఉష్ణోగ్రత నుంచి భూమిని కాపాడే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) భూమికి రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. అలాగే విత్తనాలు మొలకెత్తిన తర్వాత 45 రోజుల వ్యవధిలో పంటను భూమిలో కలియదున్నడం వల్ల భూమిలో నత్రజని మరియు కర్బన శాతం పెరిగి భూమి సారవంతం అవుతుందని, రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనడానికి పీఎండీఎస్ విధానం బాగా ఉపయోగ పడుతుందని తెలిపారు. అనంతరం కోల్మాన్‌పేట పరిధిలో రైతు రామాంజనేయులు నిర్వహించే బయో రిసోర్స్ సెంటర్‌ను సందర్శించి జీవామృతం, బీజామృతం తదితర కాషాయాలను తయారు చేసే పద్ధతులపై సిబ్బందికి శిక్షణ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సి.ఐ.శ్రీనువాస్ నాయక్‌ను కలిసిన టిడిపి నాయకులు

ఆస్పరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఆస్పరి యుపిఎస్ స్టేషన్లో నూతనంగా భాధ్యతలు చేపట్టిన సి.ఐ.శ్రీనివాస్ నాయక్ ను టిడిపి మండల కన్వీనర్ గోవిందప్ప, మాజీ సోసైటి డైరెక్టర్ కృష్ణ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్లు మల్లికార్జున, సంజన్న సి.ఐ.ని మర్యాద పూర్వకంగా కలిశారు.వారు మాట్లాడుతు ఆస్పరి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తీసుకునే చర్యలకు పూర్తిగా సహాకరిస్తామని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సమన్వయంతో పని చేయాలని కోరారు. మార్కెట్‌యార్డు డైరెక్టర్ సుదర్శన్ యాదవ్, బి.ఎస్.ఎన్.ఎల్. టెలికాం అడ్వైజర్, కమిటీ సభ్యులు బత్తిని జీవన్‌కుమార్, తంగరడోన మాబు, టిడిపి మండలకన్వీనర్ వీరేష్,సోమలింగన్న యాదవ్,తురవగల్లు ఓబులేషు, హంపయ్య పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థులు బీర్వా బహుకరణ

పగిడ్యాల, ఏప్రిల్ 22,ప్రభాతవార్త : పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యషించిన పూర్వపు విద్యార్థులు బుధవారం బీర్వాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మల్లికార్జున, ఉపాధ్యాయులకు అందజేశారు. 1990-95వ బ్యాచ్‌కు చెందిన 13 మంది పూర్వపు విద్యార్థులు పాఠశాలలలో విద్యను అభ్యషించి నందున జ్ఞాపకార్థం బీర్వాను అందజేయడంతోపాటు ఆనాడు విద్యాబోధనచేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రమణయ్యశెట్టి,పాఠశాలప్రధానోపాధ్యాయులు జి.మల్లికార్జునకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానంచేసి తమ గురుభక్తిని చాటుకున్నారు. బీర్వాను అందజేసిన పూర్వపు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించారు.

పగిడ్యాలలో అదృశ్యమైన బాలిక లభ్యం

పగిడ్యాల, ఏప్రిల్ 22,ప్రభాతవార్త : పగిడ్యాల గ్రామానికి చెందిన ఒక బాలికల కనిపించకుండా అదృశ్యమైనట్లు 112కు ఫిర్యాదు చేశారు. వెంటనే ముచ్చుమర్రి ఎస్ఐ ఎన్.నరేంద్ర హుటాహుటీన పగిడ్యాల సంఘటనా స్థలం చేరుకుని పగిడ్యాల గ్రామ పరిసరప్రాంతాలలో పోలీస్ సిబ్బంది చేత గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం బాలికను అమె స్నేహితురాలి ఇంట్లో సురక్షితంగా గుర్తించి బాలికను అమె తల్లికి అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. పిల్లలపట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వుండాలనీ, వారు ఎక్కడవెళ్లుతున్నారో ప్రత్యేక దృష్టిసారించాలనీ తల్లిదండ్రులకు ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర కోరారు.

నూతన మండల విద్యాశాఖ అధికారులను కలిసిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు

ఆదోనిటౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆదోని నియోజకవర్గ మండల విద్యాశాఖ అధికారిణి-1 ఇంద్రావతి, ఎంఈఓ-2 రంగన్నలను బుధవారం ఆదోని మండల ప్రైవేట్ స్కూల్స్ ప్రతినిధులు కలిసి పూలమాలలు, శాలువాలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఈఓ-1, 2 మాట్లాడుతూ ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలకు అన్ని విధాలుగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. విద్యాశాఖ అధికారులు ఏ వివరణ కోరినా తక్షణమే అందించి సహకరించాలని ప్రతినిధులకు తెలిపారు. అనంతరం మండల ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు వినోద్‌రెడ్డి, కార్యదర్శులు ఐ.నాగరాజు, ట్రెజరర్ రఘురామ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఏ వివరణ కోరినా తాము ఎల్లప్పుడూ సమాచారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని మండల పాఠశాలల మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బడి పిలుస్తోంది కార్యక్రమం

గడివేముల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; మండలంలోని పెసరవాయి గ్రామంలో ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు గ్రామంలో బుధవారం మేళతాళాలతో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బరామిరెడ్డి, గ్రామపెద్దలు శిరుప భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత గల ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు, స్మార్ట్ టీవీ ద్వారా బోధన, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, షూలు, వంటి వసతులు ఉంటాయన్నారు. దీనివల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. విద్యార్థులకు విలువైన నాణ్యమైన విద్య అందుతుందన్నారు. హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు రాజేష్‌యాదవ్, పాపారావు, బాలాజీసింగ్, ఎంఈఓ సుబ్బరామిరెడ్డి, గ్రామపెద్దలు శిరుప భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రైమరీ స్కూల్‌లో వైభవంగా వార్షికోత్సవ కార్యక్రమం

మద్దికెర, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలోని ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాల ఎస్సీ కలనీలో బుధవారం నిర్వహించిన పాఠశాలవార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఎంఈఓ రంగస్వామి, చిప్పగిరి ఎంఈఓ ఫరూక్, ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయులు, హెచ్‌ఎం రంగన్న, శారదా, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, చైర్మన్‌లు శ్రీరామ్, పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుకున్న పాఠశాలను మరిచిపోరాదన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అత్యవసర సేవలకు డీజిల్,పెట్రోల్ ఇవ్వాల్సిందే

గోనెగండ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : అత్యవసర సేవలైన అంబులెన్స్,పోలీసుశాఖ,మరియూ ఇతరత్ర అత్యవసరం ఉన్న పనులకు డీజిల్,పెట్రోల్ నిలువ ఉంచుకొని అమ్మకాలు జరపాలని రెవెన్యూ ఇన్‌ఫెక్టర్ రామయ్య కోరారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు.స్టాక్ ఎంత ఉన్నది రోజుకు ఎంత అమ్మకాలు జరుపుతున్నారు.పై నుంచి ఎంత స్టాక్ వస్తుందని అన్ని విషయాలను ఆరా తీశారు.ప్రజలు డీజిల్,పెట్రోల్ ఇక రావడం లేదని అనవసరమైన ప్రచారాలను నమి్మ అవసరం లేకపోయినా డీజిల్,పెట్రోల్ లను కొని ఇండ్లలో నిలువ చేసుకుంటున్నారని దీంతో అయిల్‌కు డిమాండ్ పెరిగిందని రెవెన్యూ అధికారి రామయ్య తెలిపారు.నాలుగు రోజుల జరగాల్సిన వ్యాపారం కేవలం 12గంటల లోనే అమ్మకాలు జరిగిపోతున్నాయన్నారు. వ్యవసాయ అవసరాలకు డీజిల్‌ను రైతులకు క్యాన్‌లో అమ్మకాలు జరపవచ్చును కాని పెట్రోల్‌ను మాత్రం బాటిళ్లలో అమ్మకాలు జరపరాదని బంకు యజమానులకు ఆయన సూచించారు. అట్లా అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మట్కా బీటర్‌లు అరెస్ట్

- రూ.13,860 నగదు స్వాధీనం

మంత్రాలయం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుంగభద్ర గ్రామంలో మట్కా బీటర్‌లను అరెస్టు చేసినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు.. తుంగభద్ర గ్రామానికి చెందిన బోయ బసవ, ఉప్పరి నాగరాజు, రాంపురం గ్రామానికి చెందిన రుద్రప్పస్వామి అనే ముగ్గురు వ్యక్తులు మట్కా రాస్తున్నారన్న రాబడిన సమాచరం మేరకు తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.13,860 నగదు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఎవరైనా మట్కా రాసినా, క్రికెట్ బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేదిలేదని హెచ్చరించారు. వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ వీరేష్, సిబ్బంది వీరాంజనేయులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దేవర కార్యక్రమంలో పాల్గొన్న చిన్నహ్యాట అశోక్



హొళగుంద, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; మండలంలోని మార్లమడికి గ్రామంలో శ్రీ సుంకలమ్మవ్వదేవి, శ్రీ రేణుకా యల్లమ్మవ్వ దేవి ఊరి దేవర కార్యక్రమంలో ఆలూరు తెలుగుయువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి తనయుడు, చిన్నహ్యాట అశోక్ పాల్గొన్నారు. లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దేవర కార్యక్రమాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఆయనకు గ్రామస్తులు పూలమాలలు వేసి సన్మానించారు. ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్‌బీ ఫంక్షన్ హాల్‌లో టైలర్ ముల్లా తన్విర్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోనిలో వాహనదారులకు తప్పని పెట్రోల్ కష్టాలు

- మూడు రోజులుగా తప్పని పెట్రోల్ కష్టాలు

ఆదోనిలీగల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలో మూడు రోజులుగా వాహనదారులకు పెట్రోల్ కష్టాలు తప్పడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం కారణంగా వాహనదారులు తమ వాహనాలకు పెట్రోల్ కోసం గంటల తరబడి పెట్రోల్ బంకుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుంది. అంతలోపే పెట్రోల్ అయిపోయింది అంటూ నో స్టాక్ బోర్డులు తగిలిస్తున్నారు. ఎక్కడ పెట్రోల్ ఉత్పత్తి సమస్య ఏర్పడుతుందో అక్కడే ఉత్పత్తి అధికంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన హోటల్ దుకాణదారులు డ్రమ్ముల్లో పెట్రోల్, డీజిల్ నింపుకు వెళ్తూ తమ తమ గ్రామాల్ల అదనంగా రూ.20 ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఎటు వెళ్లాలో తెలియక వాహనదారులు పెట్రోల్ కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

04 page 23_04 page 23.qxd 22-04-2026 PM 11:02 Page 1

రైతులకు బహుళ పంటలే.. భరోసా..!

: నష్టాలు తగ్గి స్థిర ఆదాయం సాధ్యం
: ఉల్లి సాగులో మిశ్రమ పద్ధతులు పాటించాలని ఆదేశం

కర్నూలు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :
బహుళ పంటల (మల్టీక్రాపింగ్) విధానాన్ని అనుసరించడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉల్లి సాగుకు సమాయత్తం అయ్యే రైతన్న - ఒక చిన్న మాట అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ఏడాది ఎర్లీ ఖరీఫ్, ఖరీఫ్ సీజన్లలో రైతులు అధికంగా ఏక పంటగా ఉల్లి సాగు చేయడంతో అధిక వర్షాల ప్రభావం వల్ల గడ్డల పరిమాణం తగ్గడం, నీటి నిల్వ కారణంగా కుళ్లిపోవడం వంటి సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. దీనివల్ల నాణ్యత తగ్గి రైతులు నష్టపోయారని వివరించారు. మార్కెట్ ఒడిదుడుకులను దృష్టిలో ఉంచుకుని ఒకే పంటపై ఆధారపడకుండా బహుళ పంటల విధానాన్ని అనుసరించాలని సూచించారు. సాగునీటి వసతి ఉన్న ప్రాంతాల్లో కూరగాయలు, పూల సాగు, వేరుశనగ వంటి పంటలను ఎత్తైన మడులపై డ్రిప్, మల్చింగ్ విధానాల్లో సాగు చేయాలని చెప్పారు. రైతుల ఆదాయం పెంపు కోసం పత్తి + పెసర, కంది + వేరుశనగ, మిరప + బంతిపూలు (పొలం చుట్టూ మొక్కజొన్న/జొన్న కంచె పంటగా), టమోటా + బంతిపూలు వంటి మిశ్రమ పంటల కలయికలను పాటించాలని సూచించారు. ఉల్లి సాగు చేయాలనుకుంటే పొలాన్ని సమ భాగాలుగా విభజించి ఉల్లితో పాటు వాము, ఎండుమిర్చి, మొక్కజొన్న వంటి పంటలను కలిపి సాగు చేయాలని సూచించారు. అధిక దిగుబడినిచ్చే రకాలను మాత్రమే ఎంచుకుని, ఎత్తైన మడులపై డ్రిప్ లేదా స్ప్రింక్లర్ విధానం ద్వారా సాగు చేయాలని తెలిపారు. పంటల ఎంపికలో సందేహాలు ఉంటే ఉద్యాన, వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రాగన్ బోట్ లో.. కర్నూలు క్రీడాకారులకు రజత పతకం

రజత పతకం సాధించిన క్రీడాకారులను అభినందించిన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్

కర్నూలు సీటీ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :
విజయవాడలో ఇటీవల ముగిసిన రాష్ట్రస్థాయి శాప్ వాటర్ స్పోర్ట్స్ లీగ్ పోటీల్లో కర్నూలు జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. డ్రాగన్ బోట్ అండర్15 విభాగంలో పాల్గొన్న జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. ఈ విజయం సాధించిన క్రీడాకారులను రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ బుధవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులను శాలువాలతో సత్కరించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలి. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని ఇస్తాయి. జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టిన ఈ విద్యార్థులు అందరికీ ఆదర్శం" అని కొనియాడారు.వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి తన వంతు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.అనంతరం జిల్లా క్రీడా భివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేసి విజేతలుగా నిలిచారని అన్నారు.శిక్షకుడు చంద్రశేఖర్ ప్రోత్సాహంతో గత సంవత్సర కాలంగా అనే పథకాలు వస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్ గుప్తా మాట్లాడుతూ జిల్లా జట్టులో చాలామంది క్రీడాకారులు టీజీ వెంకటేష్ డ్రాగన్ బోట్ క్లబ్ నుంచి ప్రతిరోజు సాధన చేస్తూ ఉన్నారని వారే అన్ని వారే కర్నూలు జిల్లా జట్టు రెండో స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య నాయకుడు మహేష్ గుప్తా, న్యాయవాది దాశెట్టి శ్రీనివాసులు,సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

టౌన్ సి.ఐ.గా భాధ్యతలు చేపట్టిన అశోక్‌కుమార్

నందికొట్కూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:
నందికొట్కూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎన్.అశోక్‌కుమార్ బుదవారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న వై.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కర్నూలు సైబర్ క్రైమ్ విభాగంలో బదిలి కావడంతో కౌతాళం సి.ఐ.గా పని చేస్తున్న ఆశోక్‌కుమార్ ఇక్కడికి బదిలిపై వచ్చారు. ఈ సంధర్భంగా సి.ఐ.మాట్లాడుతు అర్బన్ ఏరియాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన భాధ్యులపై కఠిన చర్యలు తప్పవని, పట్టణంలో ట్రాఫిక్ సమస్య పై దృష్టిసారిస్తామని, యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బెట్టింగ్, జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని సి.ఐ. హెచ్చరించారు.

పేదల పాలిట వరం సి.ఎం.సహాయనిధి -ఎమ్మెల్యే

వెలుగోడు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట ఓ వరం లాంటిదని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుదవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరులో తన స్వగృహం నందు నియోజవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 111 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.64 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సి.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అంధించడం జరుగుతుందన్నారు. గతంలో రికార్డు స్థాయిలో సి.ఎం.రిలీఫ్ ఫండ్‌ప్రజలకు అందజేశామని, ఇప్పుడు కూడా నెలలో రెండు పర్యాయాలుపేద ప్రజల వైద్య చికిత్సలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాకారంతో లక్షలల్లో సహాయం అంధిస్తున్నామన్నారు, అదే విధంగా గ్రామ పొదుపు సంఘం సహాయకులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన సెల్ పోన్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, వెలుగోడు టిడిపి కన్వీనర్ మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాం, అబ్దుల్లాపురం భాష, సర్పరాజు,ఖాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గూళ్యం లో పర్యటించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి
హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు పర్యటించారు.. గ్రామంలోని గాది లింగేశ్వర స్వామి, బీరప్ప స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమైన ఎంపీ, గ్రామ సమస్యల పై ఆరా తీశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యక చర్యలు చేపడుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, డైరెక్టర్లు రామకృష్ణ, ఉదయ్ కుమార్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే విరుపాక్షి వీరాళం

హొళగుంద, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:
ఆలూరు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని మార్లమడికి గ్రామంలో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వ, శ్రీ రేణుకా ఎల్లమ్మదేవి ఊరు దేవర కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి రూ.20 వేలు విరాళంగా ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అందించారు. ఈ కార్య క్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, జిల్లా ఉపా ధ్యక్షులు ఎస్.కె.గిరి, నాయకులు కోగిలతోట శేషప్ప, చంద్ర, గోవిం దు, మోహన్‌రాజ్, కొండా అమరేష్,అభిమానులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాములపాడు, ఏప్రిల్ 22,

ప్రభాతవార్తః
పాములపాడు మండలం వేంపెంట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెలుగోడు గ్రామానికి చెందిన సయ్యద్ నూర్ (45) మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సయ్యద్ మీర్ వెలుగోడుకు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా వెలుగోడు నుండి భానుముక్కల గ్రామానికి చెందిన జాకీర్ భానుముక్కలకు వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా మోటార్ సైకిళ్లు ఢీకొనడంతో సయ్యద్ మీర్ మృతిచెందారు. జాకీర్‌కు గాయాలు అయ్యాయి. ఈఘటనపై పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం -ఎమ్మెల్యే

నందికొట్కూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:
నందికొట్కూరు మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రైతులకు సేవలంధించేలా చేస్తామని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పాలకమండలి సమావేశం మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వం మార్కెట్ యార్డును నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 33 లక్షలు మంజూరు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి నిధులు మంజూరు

చేయించి మధ్యలోనే ఆగిపోయిన దుకాణాల భవన సముదాయాన్ని పూర్తి చేస్తామని, అలాగే మార్కెట్‌యార్డు ద్వారా రైతులకు మెరుగైన సేవలు అంధించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మురుజావలి, మార్కెట్‌యార్డు సిబ్బంది పాల్గొన్నారు.
సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ: ఎమ్మెల్యే
మండల పరిధిలోని పలువుకి మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లబ్దిదారులకు పంపిణి చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో దామగట్లకు చెందిన మొల్ల జాకీర్ అహ్మద్ రూ.90,631, సరస్వతమ్మ రూ.60,758, నందికొట్కూరు పట్టణానికి చెందిన వడ్ల అరుణ కు రూ.35 వేలు, నయీమ్ రూ.96,012, లతాదేవి రూ.1,31,851లు మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.

పేదలకు తక్కువ ధరల్లో.. నాన్యమైన మందులు అందుబాటు

నంద్యాల ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి :
స్వచ్ఛమైన నాన్యమైన మందులు తక్కువ ధరలకు అందించడమే జన ఔషదీ లక్ష్యమని రాష్ట్ర న్యాయ వాఖ మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. బుధవారము నంద్యాల ప్రభుత్వ అసుపత్రి అవరణలో జెఎస్‌డబ్ల్యూ రాంకో రేన్ సిమెంటు కంపెనీల సహకారముతో ఇండియన్ రెడ్ క్రాప్ సొసైటీ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదానమంత్రి బారతీయ జన ఔషీదీమెడికల్ స్టోరును మంత్రిఒ యన్‌యండి ఫరూక్ ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరు రాజకుమారి తదితరులు హజరైనారు ఈసందర్భమగ మంత్రి మాట్లాడుతూ పేదమరియు మ్దయతరగతి ప్రజలకు అత్యంత తక్కువ ధరల్లో నాన్యమైన మందులు అందించాలనే లక్ష్యంతో ఈ జన ఔషదీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు

సూచనలు మేరకు హాస్పటల్ డెవలనష్మఎంటె కమిటి సమావేషములో తీర్మాణము చేసి ఈ మెడికల్ షాప్‌ను రెడ్ క్రాస్‌సంస్థకు కేటాయించినట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచి సేవలను విస్తృతం చేయాలని రెడ్ క్రాస్ ప్రతినిదలకు సూచించారు.కలెక్టరు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో తక్కువ వ్యవదిలో బ్లడఖ స్టోరేజ్ సెంటరు ఏర్పాటు చేయడముతో పాటు మీ ఇంటికి మీ డాక్టరు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన తెలిపారు. అదే విదముగా ఇప్పుడు పేదప్రజలకు నాణ్యమైన మందులుతక్కువ ధరల్లో అందించేందుకు జన ఔషదీ మెడికల్ స్టోరును ప్రారంబించడము జరిగిందన్నారు. ప్రజలు ఈసదుపాయాన్ని విస్తృతంగా వినియోగించు కోవాలని కోరారు.అలాగే ఈ సందర్భబముగా ప్రముఖ వ్యాపార వేత్త గోళ్ల సుదర్శన్ రెడ్‌క్రాస్ అద్వర్యంఒ చేపట్టుతున్న సంక్షేమ కార్యక్రమాలసోసం రూ 100000విరాలం అందచేవారుని చెప్పారు.

కర్నూలు మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ గుట్టు విప్పిన పోలీసులు

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :
కర్నూలు మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ పేరుతో రేగిన కలకలం చివరకు ఎండ్ కార్డు పడింది. గతంలోనూ, ఇటీవలనూ వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు విచారణ చేపట్టగా కాలేజీలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదని తేలింది. అడిషనల్ డీఎంఈ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ కే. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులు సీనియర్ విద్యార్థుల అంతర్గత సమస్యల వల్లే వచ్చాయని వెల్లడించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు. ర్యాగింగ్ పేరుతో వచ్చిన ఇమెయిల్స్‌పై స్పందన రాకపోవడంతో ప్రిన్సిపల్ పోలీసులకు

సమాచారం అందించగా, టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. సాంకేతిక ఆధారాలు (ఫోన్ ఐడీలు, మెయిల్ లాగిన్స్) సేకరించి పరిశీలించగా అదే మెయిల్ నుంచి గతంలో కూడా ఫిర్యాదులు వెళ్లినట్లు తేలింది. మొదట విద్యార్థులు ఒప్పుకోకపోయినా, ఆధారాలు చూపించడంతో తామే ఈ ఫిర్యాదులు చేసినట్లు అంగీకరించారు. ఈ ఘటనపై ప్రెస్ మీట్‌లో ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాలేజీలో అన్ని స్థాయిల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు పనిచేస్తున్నాయని, చిన్న సమస్య అయినా నేరుగా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఇప్పటికే సంబంధిత విద్యార్థులను హాస్టల్ నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి చర్యలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి తప్పుడు చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

రైతు బజారును అకస్మికంగా తనికీ చేసిన కలెక్టరు

: అపరిశుభ్రతపై, అసహనము వ్యక్తం
నంద్యాల, ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి
జిల్లాలోమరైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయలు కల్పించడము వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంచడములో లక్ష్యంగా నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి మార్కెటింగ్ ఎడి ఎస్టేట్ అదికారులను అదేశించారు. బుదవారము టెక్కె మార్కెట్ మార్డులోని రైతు బజారును కలెక్టరు అకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్భముగ కలెక్టరు మార్కెట్ యార్డులో వివిద దుఖాణాలను పరిశీలిస్తు అక్కడి శుభ్రత నిర్వహణ తీరును సమీక్షించారు. రైతులతో ముఖాముఖి గా మాట్లాడుతూ కూరగాయల ధరలెఉ అమ్మకాల పరిస్థితి వారికి అందుతున్న వసతులు ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుపుకున్నారు. రైతులు తలెఇపిన సమస్యలను శ్రర్దగా విని వాటి పరాష్కారానికి తోణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిదముగా వినియోగదారులతో కూ మాట్లడి ధరలపై వారి అబిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల అవసరాలను రైతుల ప్రోజనాలను సమన్వయము చేసే విదంగా రైతు బజారు నిర్వమణ ఉండాలని కలెక్టరుసూచించారు. తన పర్యటరనలో బాగంగా కలెక్టరు స్వయంగా కూరగాయలు కొనుగోలు చేసి ధరలుమరియు నాన్యతను పరిశీలించారు. మరాఎ్కట్ యార్డులో కొన్ని ప్రాంతాల్లో కనిపించిన అవరిశుభ్రత షాపుల నిర్వహణలో లోపాలపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారంలో రోజుల్లో మార్కెట్‌లోని అన్ని సమస్యలను పరిస్కరించి పరిశుభ్రమైన వాతావరణాన్నిఇ కల్పించాలని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. రైతు బజారులో పారిశుధ్యం తాగునీరు సదుపాయలం చెత్త నిర్వహణ సరైన ధరల ప్రదర్శన వంటి అంశాల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని కలెక్టరు స్పష్టంచేవారు. రైతులు మరియు

వినియోగదారులసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదికారులు సమర్దవంతముగా పని చేయాలని సూచించారు. జిల్లాలో రైతు బజారులను అదర్శవంతముగా తీర్చిద్దేందుకు నిరంతరము తనికీలు నిర్వహిస్తామని ప్రజలు కూడా శుభ్రత పాటించడముతో సహకరించాలని కలెక్టరు కోరారు.

శ్రీకాలికాంబ చంద్రశేఖరస్వామి నూతన పాలకమండలి అభినంధన సభ

నంద్యాల ,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:
పట్టణంలోని /కాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థాన నూతన పాలకమండలి సభ్యుల అభినంధన సభ బుధవారం అత ఓయంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఆలయ నూతన చైర్మన్‌గా భాధ్యతలు స్వీకరించిన బింగుమళ్ళ సుబ్బలక్ష్మయ్య, పాలక మండలి సభ్యులు వసుంధరదేవ, లక్ష్మణ్‌సింగ్. వరలక్ష్మి, శారధాబాయి, భారతిఒ విజయబాస్కర్, సుబ్రమణ్యంరాజ్, పురోహిత్‌బాబు సింగ్,సుబ్రమణ్యశాస్త్రి లను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు భక్తులందరికి స్వామివారి దర్శనం సులభతరం చేసేలా, ఆలయ ప్రతిష్టను మరింత పెంచేలా, భక ఉ్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పాలక మండలి కృషి చేస్తుందన్నారు. ఈ సంధర్భంగా మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ మాట్లాడుతు దేవాలయాలుల మన సంస్కృతికి ఆధ్యాత్మికతకు నిలయాలని, భక్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నూతన పాలక మండలి పని చేయాలని ఆయన సూచించారు.



శ్రీకాళికాంబ చంద్రశేఖరస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్.ఎం.డి.ఫయాజ్, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శిలు రామచంద్రరావు, జిల్లెల శ్రీరాములు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ మురళీధర్, మాజ.ఈ కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్‌లాల్, ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు బింగ్ మల్లె శ్యామ్ సుందర్ గుప్తా, ప్రదమ నంది దేవస్థానం చైర్మన్ చలంబాబు, టిడిపి జిల్లా ఉపాధ్యాక్షులు బోయ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గంగ పుష్కరోత్సవం

మహానంది, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః
మహానంది పుణ్యక్షేత్రంలో నేడు గంగ పుష్కరోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 6 గంటలకు రాజగోపురం వద్ద గంగాదేవి ఉత్సవమూర్తులకు ఉపచార పూజలు చేసి గంగాదేవిని వేదమంత్రాలతో, మంగళవాయిద్యాలతో స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. లోపలి కోనేరులో విశేష అభిషేకాలు, అలంకార హారతులు ఇచ్చిన తదుపరి గంగా సంకల్పంచేసి గంగాదేవిని స్నానం చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు స్నానం చేసే అవకాశం కల్పిస్తామన్నారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గంగానదిలో పుష్కరస్నానం చేసినంత పుణ్యం కలుగుతుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ లాయర్‌గా పెద్ద వంగలివాసి



చాగలమర్రి: ఏప్రిల్ 22 ప్రభాతవార్త:
చాగలమర్రి మండల పరిధిలోని పెద్ద వంగలి గ్రామానికి చెందిన ఉప్పలపాటి ప్రతాప్ న్యాయవాదిని రాష్ట్ర ప్రభుత్వం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు ఆళ్లగడ్డ కు ప్రభుత్వ లాయర్ గా (ఏపీపీ) నియమించింది. ఈ మేరకు, బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారని తెలిపారు. నన్ను ప్రభుత్వ లాయర్ గా నియామకానికి కృషిచేసిన ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ, టిడిపి నాయకులు భార్గవ్ రామ్ నాయుడు, భూమా జగద్విఖ్యాతి రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో మారుమూల ప్రాంతమైన పెద్ద వంగలి గ్రామం చెందిన నన్ను ప్రభుత్వము ఏపీపీగా అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు ఆళ్లగడ్డకు నియమించడం పట్ల కృతజ్ఞతలు ఆయన తెలిపారు. తాను ఈ పదవికి అంకితభావంతో పనిచేసే ఇచ్చిన పదవికి సార్థకత చేకూరుస్తారని ఆయన తెలిపారు. ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారని ఆయన తెలిపారు.

విఓఏ లకు 5జి సెల్ పోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే

వెలుగోడు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని ఆత్మకూరు, వెలుగోడు, మహానంది మండలాలకు చెందిన విఓఏలకు 5జి సెల్ పోన్లను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పంపిణి చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు స్వయం సహాయక సంఘాలకు నిర్వహిస్తున్న మోబైల్ బుక్ కీపింగ్ లో ఏర్పడుతున్న నెట్ వర్క్ మరియు టెక్నికల్ సమస్యలను గమనించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని విఓఏ లందరికి సామ్‌సాంగ్ 5జి మొబైల్స్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. కావున విఓఏలు వీటిన జాగ్రత్తగా సద్వినియోగం చేసుకొని పొదుపు మహిళలకు మెరుగైన సేవలు అంధించాలని ఆయన తెలిపారు. అనంతరం వెలుగోడు మండలం స్రీశక్తి భవనం నందు వై.బి.శ్రీధర్‌రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఏ -వెలుగు సిబ్బందితో ప్రాజెక్టులకు సంభంధించి పలు అంశాలపై సమీక్షా సమావేశ ం నిర్వహించారు.

మలేరియా నివారణ మన చేతుల్లోనే

- డా. సింధియా శుభప్రద
కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :
మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటే అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని కర్నూల్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దిన్నె దేవరపాడు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026 థీమ్‌ను వివరించిన ఆమె, దోమల నియంత్రణ ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ విద్యార్థులు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించగా, పాఠశాల విద్యార్థులు నాటిక ప్రదర్శించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.